# అన్ని తరహా పోటీ పరీక్షలకు

**S.I , CONSTABLES, GROUPS, DSC, VRO, VRA, etc.**

# తెలంగాణ జాగ్రఫీ




బాలు పబ్లికేషన్స్

Group I, II, III, IV, DL, JL, DSC, S.I., VRO, VRA, Constables,
పంచాయితీ సెక్రటరీ మరియు ఇతర పోటీపరీక్షలకు ఉపయోగపడే పుస్తకం.

# తెలంగాణ జాగ్రఫీ

*రూపకల్పనలో పాల్గొన్నవారు:*

**కె. శ్రీనివాస్ చౌహాన్,** M.Sc., M.A, MBA, B.Ed.
*(పోటీ పరీక్షల శిక్షకులు)*

**జి. జోసఫ్,** M.A, B.Ed.
*(పోటీ పరీక్షల శిక్షకులు)*

**కె. వెంకట లక్ష్మి,** M.A., B.Ed.

BALU PUBLICATIONS
# Flat No. 206, Lorvens Complex, Beside ICICI Bank,
Chaitanyapuri, Dilsukhnagar, Hyderabad - 500 060.
C : 9866222461, 9505502630 balupublications14@gmail.com

# తెలంగాణ జాగ్రఫీ

తెలంగాణ వీరుడా ! కారణజన్ముడా !
నీ త్యాగం వృధాపోదు, ఈ యాగం వృధా కాదు
నక్షత్రాల్లా ఆకాశానికెక్కిన అమరవీరులారా !
మిమ్మల్ని కన్న తెలంగాణ మట్టి విశ్వమంతా పరిమళిస్తుంది

Copyright © 2015
All rights including copyrights © reserved with the publishers.

*Published by*
**BALU PUBLICATIONS,** Dilsukhnagar, Hyderabad.

**2015**

వెల : రూ. 130/-

*For Copies*
All Leading Bookshops in Telangana State and Publications

గమనిక: ఈ పుస్తకంలోని సమాచారం పబ్లిషర్స్ అనుమతి లేకుండా
కాపీచేసినచో చట్టప్రకారం తగు చర్యలు తీసుకొనబడును.

*Computer Typeseting : C : 9642192967*

# విషయసూచిక


| | | Page Nos. |
|---|---|---|
| 1. | తెలంగాణ ఉనికి-విస్తరణ-సరిహద్దులు | 1-4 |
| 2. | తెలంగాణ - శీతోష్ణస్థితి | 5-7 |
| 3. | తెలంగాణ - నేలలు | 8-10 |
| 4. | తెలంగాణ - అడవులు | 11-15 |
| 5. | తెలంగాణ-నదులు-నీటిపారుదల ప్రాజెక్టులు | 16-24 |
| 6. | తెలంగాణ - విద్యుత్ రంగం | 25-32 |
| 7. | తెలంగాణ - వ్యవసాయం | 33-39 |
| 8. | తెలంగాణ - ఖనిజ సంపద | 40-41 |
| 9. | తెలంగాణ - పరిశ్రమలు | 42-46 |
| 10. | తెలంగాణ - రవాణా వ్యవస్థ | 47-52 |
| 11. | తెలంగాణ రాష్ట్రం - జనాభా | 53-60 |
| 12. | తెలంగాణ - పర్యాటక రంగం | 61-83 |
| 13. | తెలంగాణ జిల్లాల సమగ్ర సమాచారం | 84-113 |
| 14. | తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన 6 నుండి 10వ తరగతి వరకు సాంఘిక శాస్త్రం సిలబస్ నుండి పోటీపరీక్షలకు ఉపయోగపడే ముఖ్యమైన అంశాలు | 114-165 |
| 15. | భూగోళ శాస్త్రం-భౌగోళిక సంబంధిత అంశాలు | 166-195 |
| | గ్రహాలు - ముఖ్యాంశాలు | 196 |

# ముందుమాట

తెలంగాణ నిరుద్యోగుల కలలను నెరవేర్చడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టి.ఎస్.పి.యస్.సి.) ను ఏర్పాటు చేసి ప్రొ. ఘంటా చక్రపాణి గారిని ఛైర్మన్‌గా నియమించి, అనుభవజ్ఞులైన ప్రొ. హరగోపాల్ ఆధ్వర్యంలో కమిటీని నియమించి, వారి సూచనల ప్రకారం తెలంగాణ అంశాలకు ప్రాధాన్యత యిస్తూ పోటీ పరీక్షల కొరకు సిలబస్ మరియు పరీక్ష విధానాన్ని రూపొందించి నూతన పద్ధతిని ప్రవేశపెట్టింది. టి.ఎస్.పి.యస్.సి. నిర్వహించే గ్రూప్స్ పరీక్షను **గ్రూప్-I, II, III** మరియు **IV** గా విభజించి పారదర్శకంగా పరీక్షలను నిర్వహించబోతోంది. వాటికి అనుగుణంగా మేము **"తెలంగాణ జాగ్రఫీ"** పుస్తక రచనకు శ్రీకారం చుట్టాం.

ఈ పుస్తకంలోని అంశాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన పాఠశాల తరగతులు 6 నుండి 10వ తరగతి వరకు సాంఘిక శాస్త్రంను అధ్యయనం చేశాం. అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్, రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర ఆర్థిక సర్వే, కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన సర్వేల ఆధారంగా ఈ పుస్తక రచన చేయటం జరిగింది.

ఈ పుస్తకం పోటీ పరీక్షార్థులకు చాలా ఉపయోగపడుతుందని నమ్ముతున్నాం. మీరు ఉద్యోగాలు పొంది, తెలంగాణ నవ నిర్మాణానికి, భావితరాల వారికి పునాది వెయ్యాలని ఆశిస్తు . . .

మీ

**రచయితలు & పబ్లిషర్స్**

# 1. తెలంగాణ ఉనికి-విస్తరణ-సరిహద్దులు

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి విడిపోయి 2014, జూన్ 2న 29వ రాష్ట్రంగా 10 జిల్లాలతో ఏర్పడిన రాష్ట్రం తెలంగాణ. ఈ రాష్ట్రం రాజకీయంగా, భౌగోళికంగా ప్రత్యేక ఉనికిని, విశిష్టతను కలిగి ఉంది. ఈ ప్రాంతం దక్కన్ పీఠభూమిలో భాగంగా ఉంది. భారత ద్వీపకల్పంలో $15^0$-$46^1$ - $19^0$ $47^1$ ఉత్తర అక్షాంశాల నుండి తూర్పు రేఖాంశాల $77^0$ $16^1$-$81^0$ $43^1$ వరకు విస్తరించి ఉన్నది.

తెలంగాణ భౌగోళిక విస్తీర్ణం 1,14,840 చ.కి.మీ. వైశాల్యంతో దక్కన్ పీఠభూమిలో భాగంగా ఉంది. ఈ పీఠభూమి సముద్ర మట్టానికి సగటున 480-600 మీటర్ల ఎత్తున ఉంది. ఆర్కేనియన్ యుగానికి చెందిన నీస్ రాతి మీద ఈ రాష్ట్రం ఏర్పడింది. ఈ పీఠభూమి ప్రాంతం ఒకప్పుడు ఎత్తయిన కొండలు గుట్టలతో ఎగుడు, దిగుడులతో ఉన్న శిల ప్రాంతం. తెలంగాణ పీఠభూమి ఉపరితలంపై ముదురు గోధుమ వర్ణపు కొండలు, ఎర్రని ఇసుక రేణువులు, ఋతు సంబంధ నది ప్రవాహాల ద్వారా ఏర్పడిన చెరువులు ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో దక్షిణ ప్రాంతంలో విస్తరించబడి ఉంది.

- ❖ తెలంగాణ రాష్ట్ర విస్తీర్ణం - 1,14,840 చ.కి.మీ.
- ❖ తెలంగాణ రాష్ట్రం దేశ వైశాల్యంలో - 12వ స్థానం
- ❖ 2011 లెక్కల ప్రకారం తెలంగాణ దేశ జనాభాలో - 12వ స్థానం మరియు 2.90% ను కల్గివుంది..
- ❖ భారతదేశ వైశాల్యంలో తెలంగాణ శాతం - 2.79%

ప్రాచీన వాఙ్మయ శాసనాధారాలను బట్టి స్థూలంగా నర్మదా, తుంగభద్రా నదుల మధ్యప్రాంతం దక్షిణాపథకమని (తెలంగాణ) చెప్పవచ్చును.

తెలంగాణలో అధిక భాగం ఎర్రనేలలు కనిపిస్తాయి. మహబూబ్‌నగర్, హైద్రాబాద్, మెదక్, కరీంనగర్, వరంగల్, నల్గొండ జిల్లాలో గోధుమ రంగు గరప బంకమన్నుగల చెలక నేలలు విస్తరించి ఉన్నాయి. అదేవిధంగా ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాలో ఈ నేలలు సాధారణంగా కనిపిస్తవి. ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు గోదావరి సమీపంలో, మహబూబ్‌నగర్ పశ్చిమ భాగంలోను లోతైన నల్లరేగడి భూములు ఉన్నవి. లోతైన నల్లరేగడి భూఖండాలకు మధ్య ఉత్తర, దక్షిణంగా నిజామాబాద్, మెదక్, హైద్రాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల పశ్చిమ భాగాల్లో నల్లరేగడి భూములు ఉన్నవి. నల్లగొండ జిల్లా దక్షిణ ప్రాంతంలోను మహబూబ్‌నగర్ జిల్లా ఆగ్నేయ మూలలోను నల్లభూములు ఉన్నవి.

- ❖ తెలంగాణ రాష్ట్రంలో ఏ జిల్లా ఇతర రాష్ట్రాలతో సరిహద్దు కల్గి లేదు - **హైద్రాబాద్**
- ❖ తెలంగాణలో విస్తీర్ణం రీత్యా పెద్ద జిల్లా - **మహబూబ్ నగర్ (18,432 చ.కి.మీ.)**
- ❖ తెలంగాణలో విస్తీర్ణం రీత్యా అతిచిన్న జిల్లా - **హైద్రాబాద్ (217 చ.కి.మీ.)**

- తెలంగాణలో అతిపెద్ద పట్టణం - **హైద్రాబాద్**
- తెలంగాణ జనాభా - **3,51,93,978**
- తెలంగాణ రాష్ట్ర సగటు జనసాంద్రత - **307 చ.కి.మీ.**

| తెలంగాణ రాష్ట్ర గుర్తులు | | అధికారికంగా గుర్తించిన తేది | శాస్త్రీయ నామం |
|---|---|---|---|
| 1. రాష్ట్రపక్షి | పాలపిట్ట | నవంబర్ 18 2014 | కొరాషియస్ బెంగాలెన్సిస్ |
| 2. రాష్ట్ర వృక్షం | జమ్మి | నవంబర్ 18 2014 | ప్రోసోపిస్ సినరేరియా |
| 3. రాష్ట్ర జంతువు | మచ్చల జింక | నవంబర్ 18 2014 | ఆక్సిస్ ఆక్సిస్ |
| 4. రాష్ట్ర పుష్పం | తంగేడు | నవంబర్ 18 2014 | కేసియా ఆరిక్యులేటా |
| 5. రాష్ట్ర పండు | సీతాఫలం | నవంబర్ 18 2014 (G.O. No.23) | అనోనా స్క్వామోసా |

- రాష్ట్ర చిహ్నం - కాకతీయ కళాతోరణం, చార్మినార్ (రూపొందించిన వారు ఏలే లక్ష్మణ్).

**తెలంగాణలో లభించే ఖనిజ నిక్షేపాలు**

- ఆదిలాబాద్, ఖమ్మం, సింగరేణి, కొత్తగూడెం, రంగారెడ్డి జిల్లాలోని తాండూరు ప్రాంతాలలో బొగ్గు నిల్వలు విస్తారంగా ఉన్నవి.
- ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం ప్రాంతాలలో ముడి ఇనుము బాగా లభిస్తుంది.
- ఆదిలాబాద్, తాండూరు, నల్గొండ (మిర్యాలగూడ, హుజూర్‌నగర్) జిల్లాలలో సిమెంట్ పరిశ్రమలకు ఉపయోగపడే సున్నపురాయి నిల్వలున్నవి.
- మహబూబ్‌నగర్ జిల్లా కొల్లాపూర్ తాలూకాలో రాతినార లభిస్తుంది.
- ఖమ్మం జిల్లాలో ఇల్లెందు, మహబూబ్‌నగర్ జిల్లా కొల్హాపూర్‌లో బేరైట్స్ నిక్షేపాలు లభిస్తాయి.
- నల్గొండ, ఆదిలాబాద్ జిల్లాల్లో కుండలు, ఇటుకలు చేయడానికి వాడే బంకమన్ను నిల్వలు ఉన్నవి.

**తెలంగాణలోని అడవులు**

- తెలంగాణలో 29,242 చ.కి.మీ. హెక్టార్లలో అడవులు విస్తరించి ఉన్నవి.
- తెలంగాణలో అడవులు 23.92% విస్తరించి ఉన్నాయి.
- ఈ అడవులలో టెక్టొనా గ్రాండిస్ అనేది ముఖ్యమైన జాతి.
- రాష్ట్రంలో ఎక్కువ విస్తీర్ణం అడవులు గల జిల్లా ఖమ్మం (47.05%).
- రాష్ట్రంలో అడవులు లేని జిల్లా హైదరాబాద్.

- రాష్ట్రంలోని నల్గొండ జిల్లా 6.03% తో అతి తక్కువ అడవులను కల్గి ఉంది..
- తెలంగాణ అడవులలో బంక, తేనె, చింతపండు, ఉసిరి, కుంకుడు అడ్డాకులు లభ్యమవుతున్నాయి.
- చిట్టడవులు విస్తారంగా నల్గొండ జిల్లా, మెదక్ జిల్లా, రంగారెడ్డి జిల్లా (వికారాబాద్) ప్రాంతంలో ఉన్నాయి.

**వర్షపాతం**

- తెలంగాణ రాష్ట్రంలో అడవులు ఎక్కువగా ఉన్నందు వల్ల సగటున 35 సెంటిమీటర్ల వర్షపాతం ఉంటుంది.

**తెలంగాణలో ప్రవహిస్తున్న నదులు**

| | | |
|---|---|---|
| మహబూబ్‌నగర్ | : | దిండి, కృష్ణా, తుంగభద్ర |
| నిజామాబాద్ | : | మంజీర |
| రంగారెడ్డి | : | మూసి |
| ఆదిలాబాద్ | : | గోదావరి, ప్రాణహిత, పెన్‌గంగ, పార్థ |
| కరీంనగర్ | : | మానేరు, గోదావరి |
| వరంగల్ | : | మున్నేరు, పాలేరు, వైరా, గోదావరి |
| ఖమ్మం | : | మున్నేరు, వైరా, కిన్నెరసాని, గోదావరి, శబరి, సీలేరు |
| నల్గొండ | : | కృష్ణా, మూసి, హలియా |

**తెలంగాణతో సరిహద్దులు గల రాష్ట్రాలు**

| | | |
|---|---|---|
| 1. కర్ణాటక | - | మెదక్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ |
| 2. చత్తీస్‌ఘడ్ | - | ఖమ్మం, కరీంనగర్, వరంగల్ |
| 3. మహరాష్ట్ర | - | ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్ |
| 4. ఆంధ్రప్రదేశ్ | - | నల్గొండ, ఖమ్మం, మహబూబ్‌నగర్ |

| తెలంగాణ దిక్కులు | సరిహద్దు రాష్ట్రాలు |
|---|---|
| 1. ఉత్తరం, వాయువ్యం | మహరాష్ట్ర |
| 2. దక్షిణ, తూర్పు | ఆంధ్రప్రదేశ్ |
| 3. పశ్చిమన | కర్నాటక |
| 4. ఈశాన్యం | చతిస్‌ఘడ్ |

**ఆంధ్రప్రదేశ్‌లో కలుపబడిన తెలంగాణలోని మండలాలు**

ఖమ్మం జిల్లాలోని 7 మండలాలు అవి:-

1. వేలేరు పాడు
2. కుక్కనూరు
3. చింతూరు
4. వి.ఆర్.పురం
5. బూర్గంపాడు
6. కూనవరం
7. భద్రాచలంలోని కొంత భాగం

## నైసర్గిక వర్గీకరణ

నిమ్నోన్నతాల ఆధారంగా తెలంగాణ రాష్ట్రాన్ని మూడు సహజ మండలాలుగా విభజించవచ్చును. అవి:

1. తీర మైదానం, 2. తూర్పు కనుమలు, 3. పడమటి పీఠభూమి.

### 1. తీరమైదానం

తూర్పు కనుమలకు బంగాళాఖాతపు తీరరేఖకు మధ్య గల మైదాన ప్రాంతమే తీరమైదానం. తీరమైదానాలు సారవంతమైన భూములతో కూడుకొని అనేక పంటల అధికోత్పత్తికి తోడ్పడుతున్నాయి. ఈ తీరమైదానం సముద్రాలు కల్గిన ప్రాంతాలలో అధికంగా ఉండును. తెలంగాణ రాష్ట్రానికి సముద్ర తీరాలు లేవు.

### 2. తూర్పు కనమలు

ఇవి దక్కన్ పీఠభూమికి తూర్పుగాను, తీరమైదానానికి పశ్చిమంగా ఉన్నాయి. ఇవి బసాల్ట్ అనే అగ్నిశిలతో ఏర్పడ్డాయి. ఈ కనుమలు అనేక ప్రాంతాలలో దాదాపు 1200 కి.మీ. ఎత్తు వరకు ఉన్నాయి. వీటిని వివిధ పేర్లతో పిలుస్తారు.

ఖమ్మం జిల్లాలో - పాపికొండలు

మహబూబ్‌నగర్‌లో - నల్లమల్ల ఆమ్రాబాద్, అమరాబాద్ గుట్టలు

### 3. పడమటి పీఠభూమి

- ఇది మొత్తం తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలన్నింటిలోను వ్యాపించి ఉంది.
- పడమటి పీఠభూమి పురాతనమైన పెనిప్లేన్, గోండ్వానా శిలలతో ఉన్నది.
- పడమటి పీఠభూమి హైద్రాబాద్ నగరంలో 600 మీ.ల ఎత్తులో కలదు.
- తెలంగాణలో పీఠభూములను వివిధ పేర్లతో పిలుస్తారు.

రంగారెడ్డి జిల్లాలో - అనంతగిరి గుట్టలు, రాచకొండలు

కరీంనగర్ జిల్లాలో - కంగల్ గుట్టలు

ఖమ్మం జిల్లాలో - రాజు, యల్లండ్ల గుట్టలు

నిజామాబాద్ జిల్లాలో - సిర్పపల్లి పంక్తులు

ఆదిలాబాద్ జిల్లాలో - గోలి కొండలు, నిర్మల్ గుట్టలు

# 2. తెలంగాణ - శీతోష్ణస్థితి

సాధారణంగా తెలంగాణ శీతోష్ణస్థితి భారతదేశపు శీతోష్ణస్థితిని పోలి ఉంది. భారత వాతావరణ శాస్త్ర శాఖవారు విభజించిన నాలుగు ఋతువులు తెలంగాణకు కూడా వర్తిస్తాయి.

1. వేసవి కాలం (మార్చి - మే)
2. వర్షాకాలం (జూన్ - సెప్టెంబర్)
3. ఈశాన్య ఋతువపనాల కాలం (అక్టోబర్ - నవంబర్)
4. శీతాకాలం ( డిసెంబర్ - ఫిబ్రవరి)

## 1. వేసవికాలం (మార్చి - మే)

ఈ కాలంలో ఉష్ణోగ్రత రాష్ట్రమంతటా అత్యధికంగా ఉంటుంది. మే నెలలో ఉష్ణోగ్రతలు ఎక్కువ. రాష్ట్రంలో సగటు గరిష్ఠ ఉష్ణోగ్రత 34.5$^0$C, ఒక్కోసారి 45$^0$C దాటుతుంది. సగటు కనిష్ఠ ఉష్ణోగ్రత 22$^0$C భద్రాచలంలో నమోదు అవుతుంది.

ఈ కాలంలో క్యుములోనింబస్ మేఘాల వల్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు, చిన్న చిన్న ఈదురుగాలులు వీస్తాయి. వీటినే సంవాహన వర్షాలు అంటారు. ఈ కాలంలో పిడుగులు పడి పొలాలల్లో రైతులకు ఆస్తి, ప్రాణ నష్టం జరుగుతుంది. ఈ కాలంలో వచ్చె వర్షాలను మ్యాంగో షవర్ వర్షాలు లేదా ముంగారు వర్షాలు అంటారు. మే నెలలో వడగాలులు ఎక్కువగా వీస్తాయి.

## 2. వర్షాకాలం (జూన్ - సెప్టెంబర్)

జూన్ నెల రెండవ వారంలో తెలంగాణలో నైరుతి ఋతుపవనాల ప్రవేశంతో వర్షాలు ప్రారంభమై జూన్ నెలాఖరుకు రాష్ట్రమంతటా విస్తరిస్తాయి. రాష్ట్రంలో ఋతుపవనాల వలన అధిక వర్షపాతం పడుతుంది. రాష్ట్రంలో అత్యధిక వర్షపాతం ఆదిలాబాద్ జిల్లాలో సీలేరులో పడుతుంది. తెలంగాణలో సగటు వర్షపాతం 893 మి.మీ. ల వర్షం సంభవిస్తుంది.

## 3. ఈశాన్య ఋతువపనాల కాలం (అక్టోబర్ - నవంబర్)

రాష్ట్రంలో అక్టోబర్ మాసంలో నైరుతి ఋతుపవనాల తిరోగమనం ఈశాన్య ఋతుపవనాల ప్రవేశం జరుగుతుంది. వీటి ప్రభావం వలన నవంబర్, డిసెంబర్ మాసాలలో వర్షం కురుస్తుంది. ఈ కాలంలో చక్రవాతాల వల్ల వర్షం కలుగుతుంది.

## 4. శీతాకాలం ( డిసెంబర్ - ఫిబ్రవరి)

రాష్ట్రంలో చలికాలంలో గరిష్ఠ ఉష్ణోగ్రత 29$^0$C నుండి 12$^0$C వరకు తగ్గుదల కనిపిస్తుంది. ఈ కాలంలో హైదరాబాద్, నిజామాబాద్ మొదలైన ప్రాంతాలు బాగా చల్లగా ఉంటాయి.

వర్షం, నేలలు, పంటల సాగును ఆధారంగా చేసుకొని తెలంగాణ రాష్ట్రం నాలుగు వ్యవసాయ శీతోష్ణమండలాలుగా విభజించబడింది. అవి:

1. ఉత్తర తెలంగాణ జోన్ (కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్)
2. మధ్య తెలంగాణ జోన్ (వరంగల్, ఖమ్మం, మెదక్)
3. దక్షిణ తెలంగాణ జోన్ (మహబూబ్‌నగర్, నల్గొండ, రంగారెడ్డి)
4. ఎత్తైన ప్రాంతాలు మరియు గిరిజన ప్రాంతాల జోన్ (ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాలోని గిరిజన ప్రాంతాలు)

- తెలంగాణ రాష్ట్రంలో అర్థశుష్క పరిస్థితులు ఉన్నాయి. ముఖ్యంగా వేడి మరియు పొడి వాతావరణం ఉంటుంది. వేసవి కాలంలో అత్యధిక ఉష్ణోగ్రతలు ఈ క్రింది ప్రాంతాలలో ఎక్కువగా నమోదవుతుంది. అవి :
  రామగుండం (కరీంనగర్), కొత్తగూడెం (ఖమ్మం), మణుగూరు (ఖమ్మం) పాల్వంచ (ఖమ్మం), మంచిర్యాల (ఆదిలాబాద్). శీతాకాలంలో చల్లగా ఉండే ప్రాంతాలు నిజామాబాద్, హైద్రాబాద్‌లు.

## వర్షపాతం

- తెలంగాణ రాష్ట్ర సాధారణ వార్షిక వర్షపాతం 906 మిల్లీ మీటర్లు.
- తెలంగాణ రాష్ట్రంలో 80 శాతం వర్షపాతం నైరుతి ఋతుపవనాల కాలంలోనే కురుస్తుంది.
- రాష్ట్రంలో సాధారణ వార్షిక వర్షపాతం 906.6 మి.మీ.లు కాగా 2013-14 లో అత్యధికంగా 1162.4 మిల్లీమీటర్ల వర్షపాతం కురిసింది.
- నిజామాబాద్, ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం జిల్లాలు సంవత్సరానికి 1000 మిల్లీమీటర్లకు పైగా వర్షపాతం పొందుతాయి.
- కరీంనగర్, మెదక్, నల్గొండ జిల్లాలు 850 నుండి 1000 మిల్లీ మీటర్ల మధ్య వర్షపాతం పొందుతాయి.
- రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాలు 850 మిల్లీ మీటర్ల కంటే తక్కువ వర్షపాతం పొందుతాయి.
- 2013-14 కాలానికి సంబందించి నైరుతి రుతుపవనాల కాలంలో 852 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదయింది.
- ఈశాన్య ఋతుపవనాల కాలంలో 243 మి.మీ. వర్షపాతం కురిసింది. తెలంగాణ రాష్ట్రంలో వర్షపాతం ఏకరీతిన ఉండక, వివిధ శీతోష్ణస్థితి మండలాలలో విభిన్న రకాలుగా ఉంటోంది.

| **2012-13 సర్వే ఆధారంగా తెలంగాణ సంవత్సర వర్షపాతం** | |
|---|---|
| **అత్యధికం** | **మి.మీ.లలో** |
| 1. ఖమ్మం | 1428.1 |
| 2. ఆదిలాబాద్ | 1121.2 |
| **అత్యల్పం** | మి.మీ.లలో |
| 1. మహబూబ్‌నగర్ | 1121.2 |
| 2. నల్గొండ | 663.0 |

| 2012-13 సర్వే ఆధారంగా వివిధ కాలంలో తెలంగాణలో వర్షపాతం | | |
|---|---|---|
| | జిల్లా పేరు | నైరుతి ఋతువులో వర్షపాతం |
| అత్యధికం | ఖమ్మం | 1041.4 మి.మీ. |
| | ఆదిలాబాద్ | 982.7 మి.మీ. |
| అత్యల్పం | మహబూబ్‌నగర్ | 416.4 మి.మీ. |
| | నల్గొండ | 450.9 మి.మీ. |

| 2012-13 సర్వే ఆధారంగా తెలంగాణ రాష్ట్రంలో ఈశాన్య ఋతువులో వర్షపాతం | | |
|---|---|---|
| | జిల్లా పేరు | ఈశాన్య ఋతువులో వర్షపాతం |
| అత్యధికం | ఖమ్మం | 316.8 మి.మీ. |
| | వరంగల్ | 162.0 మి.మీ. |
| అత్యల్పం | ఆదిలాబాద్ | 79.4 మి.మీ. |
| | మహబూబ్‌నగర్ | 98.7 మి.మీ. |

| 2012-13 సర్వే ఆధారంగా తెలంగాణ రాష్ట్రంలో వేసవిలో వర్షపాతం | | |
|---|---|---|
| | జిల్లా పేరు | వేసవిలో వర్షపాతం |
| అత్యధికం | హైద్రాబాద్ | 70.6% |
| | రంగారెడ్డి | 54.8% |
| అత్యల్పం | ఆదిలాబాద్ | 15.3% |
| | నల్గొండ | 19.3% |

| 2012-13 సర్వే ఆధారంగా తెలంగాణ రాష్ట్రంలో శీతాకాలంలో వర్షపాతం | | |
|---|---|---|
| | జిల్లా పేరు | ఈశాన్య ఋతువులో వర్షపాతం |
| అత్యధికం | నల్గొండ | 53.6% |
| | కరీంనగర్ | 49.4% |
| అత్యల్పం | రంగారెడ్డి | 18.4% |
| | హైదరాబాద్ | 21.0% |

# 3. తెలంగాణ - నేలలు

- భూమి ఉపరితలంపై నదులుగా ఉన్న పొరనే నేల అంటారు.
- నేలను గురించి అధ్యయనంచేసే శాస్త్రమును "పెడాలజి" అంటారు.
- శిలలు శైథిల్యం చెందగా ఏర్పడే పదార్థాన్నే "మృత్తిక" అంటారు.
- తెలంగాణ రాష్ట్రం భారత ద్వీపకల్పంలోని ఈస్టర్న్ సీ బోర్డ్ మధ్య పేలికలో దక్కన్ పీఠభూమిపై ఉంది.
- తెలంగాణ రాష్ట్రం అధిక సారవంతమైన ఒండ్రు నేలలు నుండి నిస్సారమైన ఇసుక నేలల వరకు పలు రకాల నేలలు కలిగిఉంది.
- తెలంగాణలో ఎగుడు, దిగుడులు గల పెనిప్లేయిన్‌లు కల్గి ఉన్నప్పటికి ఎర్ర నేలలు, నల్ల నేలలు, లేటరైట్ నేలలు లాంటివి విస్తరించి వున్నాయి.
- **తెలంగాణ రాష్ట్రంలో ప్రధానంగా ఎర్ర నేలలు, ఒండ్రు నేలలు, నల్లరేగడి నేలలు, లాటరైట్ నేలలు విస్తరించి ఉన్నాయి. అవి:**

## ఎర్ర నేలలు

- రాష్ట్రంలో అధిక భాగం ఎర్ర నేలలు ఉన్నాయి.
- ఈ నేలల్లో మొక్కలకు కావలసిన పౌష్టిక, సేంద్రియ పదార్థాలు తక్కువ, భాస్వరం అధికంగా ఉండును.
- తెలంగాణలో ఈ నేలలను చల్క, దుబ్బ నేలలుగా వర్గీకరించారు.
- చల్క నేలలు క్వార్ట్‌జైట్, ముడి గ్రానైట్ రాళ్ళు రూపాంతరం చెందడం వల్ల ఏర్పడతాయి.
- చల్క నేలలు చాలా దిగువగా అంటే గుట్టల మధ్య భాగం వాలు భూములలో ఎక్కువగా ఉంటాయి.
- దుబ్బ నేలలు తక్కువ సారవంతం కలిగి ఉండి ముఖ్యంగా పాలిపోయిన బూడిద రంగులో ఉంటాయి.
- ఈ ఎర్ర నేలల్లో ఐరన్ ఆక్సైడ్ ఎక్కువగా ఉన్నందు వలన వీటికి "ఎరుపు రంగు" వస్తుంది.
- ఈ ఎర్ర నేలల్లో ప్రధాన పంట వేరుశనగ పండును.
- ఎర్ర నేలలు వదులుగా ఉండును.
- ఈ ఎర్ర నేలలు తెలంగాణ రాష్ట్రంలోని మహబూబ్‌నగర్, నల్గొండ, ఖమ్మం, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, నిజామాబాద్‌లలో ఎక్కువగా విస్తరించి ఉన్నాయి. ఆదిలాబాద్ జిల్లాలో ఈ నేలలు తక్కువ విస్తరించి ఉన్నాయి.
- ఈ నేలలు తెలంగాణలో 48% విస్తరించి ఉన్నాయి.

**నల్లరేగడి నేలలు**

- అర్ధ శుష్క పరిస్థితులు ఉండే దక్కన్ పీఠభూమిలో లావా, నీస్, గ్రానైట్ శిలలపై ఈ మృత్తికలు ఏర్పడతాయి.
- ఇవి ఎక్కువగా బంకమన్నును కలిగి, తేమను నిల్వ ఉంచుకొనే శక్తిని ఎక్కువగా కలిగి ఉంటాయి.
- ఈ నేలలను "రేగర్ నేలలు" అని అంటారు.
- ఈ నేలల్లో ఇనుము, కాల్షియం శాతం ఎక్కువగాను, బాస్వరం, నైట్రోజన్, సేంద్రియ పదార్థం శాతం తక్కువగాను ఉంటాయి.
- ఈ నేలలు తెలంగాణలోని ఆదిలాబాద్, రంగారెడ్డి మరియు నిజామాబాద్‌లలో ఎక్కువగాను, కరీంనగర్, వరంగల్, మహబూబ్‌నగర్‌లలో తక్కువగా విస్తరించి ఉన్నాయి.
- ఈ నేలల్లో ప్రధానంగా పత్తి, పొగాకు, పసుపు, మిరప, సజ్జ, జొన్న పంటలు అధికంగా పండును.
- తెలంగాణ రాష్ట్రంలో ఈ నేలలు 25% విస్తరించి ఉన్నాయి.
- ఈ నేలలు తేమను చాలా కాలం నిల్వ ఉంచుకుంటాయి.

**రాతి నేలలు (లేటరైట్ నేలలు)**

- ఈ నేలలు దేశంలో 4.3% విస్తరించాయి.
- తెలంగాణ రాష్ట్రం మొత్తంగా అన్ని జిల్లాలలో ఈ నేలలు 25% విస్తరించి ఉన్నాయి.
- ఈ నేలలు తడిసినప్పుడు మెత్తగా ఉండి ఎండినపుడు గట్టిగా ఉంటాయి. కనుక వీటిని 'Brick Soil' అంటారు.
- ఈ నేలలు ఆమ్ల లక్షణాలను కలిగి ఉంటాయి.
- ఈ నేలలు అల్యూమినియం, ఇనుముల హైడ్రైడ్ ఆక్సైడ్‌ల మిశ్రమం.
- ఈ నేలలు వర్షానికి తడిచి నల్లగా తడిచి నల్లగా మారుతాయి.
- ఇవి ఎక్కువ వర్షపాతం, అధిక తేమ, ఎక్కువ ఉష్ణోగ్రత గల ప్రాంతాలలో ఏర్పడతాయి.
- ఈ నేలలు తెలంగాణలోని మెదక్, ఖమ్మంలలో మాత్రమే విస్తరించి ఉన్నాయి.
- ఈ నేలలు ఎక్కువగా అధిక తేమ, ఎక్కువ ఉష్ణోగ్రత గల ప్రాంతాలలో ఏర్పడతాయి.
- ఈ నేలలు పీత వర్ణం, గోధుమ, ఎరుపు రంగులను కలిగి ఉంటాయి.
- ఈ నేలలో ఇటుకలు తయారు చేస్తారు.
- ఈ నేలలో కాఫీ, తేయాకు, రబ్బరు, జీడిమామిడి, సుగంధ ద్రవ్య పంటలు ఎక్కువగా పండుతాయి.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Telangana+Geography**

* * *